మిగతాకథ చదివినట్టు వెండి తెరపై చూసి మీరంతా తరిస్తారని ఆశిస్తూ.

—కె. నారాయణరెడ్డి
ఇ-86/2, 1-3 బి. టెక్,
కె.యస్.ఆర్.ఎమ్. ఇంజనీరింగ్ కాలేజి,
కడప 516001

నెత్తికి గాగుల్స్‌తో ఉన్న హీరోయిన్ కేసి కొంటెగా చూస్తాడు.

"నువ్వు చూడాల్సింది నన్ను కాదు, కార్‌ని."

హీరో కార్ వద్దకి వెళతాడు.

మళ్ళీ హీరోయిన్ గొనువేపు చూస్తాడు.

"ఎత్తు చూస్తాను."

"ఏమిటి?"



## కారు గారేజిలో హీరో

హీరో ఒక గారేజిలో మెకానిక్. కమెడియన్ అతడికి అసిస్టెంటు. హీరోయిన్ మరియు స్నేహబృందం ఉన్న కారు ఆ గ్యారేజివరకూ వచ్చాక ఆగిపోతుంది. హీరోయిన్ కారు రిపేర్ కోసం గారేజి కొస్తుంది.

"గురూ ఏం చేస్తున్నావ్? ప్రీమియర్ పద్మిని వచ్చింది. తొందరగా రా!" కేకేస్తాడు కమేడియన్.

"నేనిక్కడ బాటరీ దిమ్మకి స్క్రూ బిగించి అయిల్ వేస్తున్నాను. కాస్సేపు ఆగమను" జవాబిస్తాడు హీరో.

దానితో హీరోయిన్‌కి కోపమొస్తుంది.

"ఏయ్ మిస్టర్! నేనెవరో మీ గురువు! తెలిస్తే వచ్చి కాళ్ళమీద పడతాడు. నేను ఈ వూరికే కోటీశ్వరుడు "జగన్"గారి కూతుర్ని."

"గురూ కొంప మునిగింది, ప్రీమియర్ పద్మిని కాదుట. ఇంపోర్టెడ్‌ట."

హీరో విసుక్కుంటూ ఆయిల్ కేన్‌తోపాటు వస్తాడు.

తొడలవరకు మిడ్డీతో, కళ్ళకి ఛ.... ఛ....

హీరోయిన్ స్నేహబృందం కిసుక్కున నవ్వుతారు. (అర్థమయిన ప్రేక్షకులుకూడా నవ్వుతారు.)

"అదే, కారు బోయ్‌నెట్"

"సరే చూడు."

హీరో బోయ్‌నెట్ ఎత్తి చూస్తాడు.

"ఇంజన్ పూర్తిగా ఎండిపోయింది. కొంచెం అయిల్ వేస్తే ఫ్రీగా నడుస్తుంది."

"నీ దగ్గర ఆయిల్ ఉందా?" అడుగుతుంది హీరోయిన్.

"మన కేన్ నిండా ఆయిల్ ఎప్పుడూ ఉంటుంది. ఇలా ఎండిపోయిన ఇంజన్లకి అయిల్ వేసి, ఫ్రీగా నడిపించడం నాకు బాగా తెలుసు" (ఈ డైలాగ్‌లో డబుల్ మీనింగ్ వెతికేవారికి కళ్ళు పోతాయి. ఇది చాలా 'పవిత్రమైన' డైలాగ్.)

కారు రిపేర్ చేసేక హీరోయిన్ స్నేహబృందం వెళ్ళిపోతారు. ప్రేక్షకులు ఊపిరి పీల్చుకుంటారు.

— సోమయాజుల సాయిప్రసాద్
డోర్ నెం. 15-2-55, ఎమ్. జి. రోడ్
విజయనగరం - 531 202

**శ్రీ శారదా పబ్లిషింగ్ హౌస్**
**విజయవాడవారు సమర్పిస్తున్న**
**సరికొత్త ఫీచర్**

మినీకథ




"డార్లింగ్! చిన్నగా పిలిచింది హేమ.

వాలు కుర్చీలో ఈజీగా కూర్చుని పేపరు చదువుకుంటున్న పరాత్పరరావు పేపర్లోంచి తలెత్తి ఏమిటన్నట్టుగా హేమ వైపు చూశాడు.

"పూంచ్ సరిహద్దులోకి పాకిస్తాన్ సైన్యాలు చొచ్చుకుని వచ్చాయటగా! యుద్ధం తప్పదంటావా?" కళ్ళనిండా ఉత్సుకతని నింపుకుని ప్రశ్నించింది హేమ. అంతర్నేత్రంతో చూస్తే కాని ఆ కళ్ళ వెనుక దాగి వున్న ఆందోళన అసహ్యం కనిపించవు.

పరాత్పరరావు హేమ వైపు చూశాడు. పెద్ద పెద్ద కళ్ళతో పదేళ్ళకే....పన్నెండేళ్ళ పిల్లలా కన్పించే హేమలో ఇప్పటి నుండే ఎందుకా ఆలోచనః తరచి చూస్తే ఇప్పటి తరం తిన కంటే చాలా ముందుకు వెళ్ళిపోతోందనిపిస్తోంది. ఆ వయసులో తనకసలు తన దేశం పేరేమిటో తెలీదు. కానీ ఇప్పుడు 'హేమ' దేశ రక్షణ గురించి ఆలోచిస్తోంది. మార్పు అనేది ఎప్పుడు ఏరూపంలో వస్తోందో తెలియకుండానే వస్తోంది.

పరాత్పరరావుకి కేరేజి సర్ది అందిస్తూ చెప్పింది లలిత. "రాత్రి ట్రైనుకు మా అమ్మా వాళ్ళు వస్తాం అన్నారు. ఆఫీసునుండి అటే స్టేషనుకి వెళ్ళరండి"

పాతకాలం డొక్కు సైకిలు తుడుస్తూ "అలాగే" అన్నాడు పరాత్పరరావు.

రెండు నిమిషాల తరువాత ఏదో గుర్తుకి వచ్చినట్లుగా "ఏమండీ" అంటూ మళ్ళీ పిల్చింది లలిత. సైకిలెక్కబోతున్నవాడల్లా ఆగి ఏమిటన్నట్లుగా చూశాడు లలితవైపు-పరాత్పరరావు.

ఇంట్లో సరుకులన్నీ నిండుకున్నాయి. ఓ యాభై రూపాయలివ్వండి. వెచ్చాలు తెప్పిస్తాను"

మారు మాట్లాడకుండా యాభై రూపాలిచ్చేశాడు పరాత్పరరావు. ఆ సాయంత్రం వచ్చిన పరాత్పరరావు అత్తగారూ వాళ్ళు నాలుగు రోజులుండి నగర సౌందర్యాన్ని తనివి తీరా చూసి మరీ వెళ్ళారు. వెళ్ళే ముందు "చీర" పెట్టాలని లలిత గొడవ. అసలే నెలాఖరు. దాంతో వల్ల కాదని చెప్పాడు పరాత్పరరావు.

"మా వాళ్ళంటే మీ కిష్టంలేదు. అందుకే వాళ్ళెప్పుడు వచ్చినా అంటీ ముట్టనట్టు ప్రవర్తిస్తారు. అదే మీ చెల్లెలో అమ్మో వస్తే ఇప్పుడు చీర పెట్టరా? ఇదంతా నా ఖర్మ" అంటూ ఆ రాత్రి ముసుగు తన్నింది లలిత.

ఆ ప్రవాహసనం నుంచి తప్పించుకోవడానికి ఓ రెండొందల రూపాయలు అప్పుచేయక తప్ప లేదు పరాత్పరరావుకి. ఆ మర్నాడు ఆఫీసుకి

వెళ్ళాక తెలిసింది పరాత్పరరావుకి. తండ్రిరాసిన ఉత్తరం ద్వారా.

చెల్లి పెళ్ళి కుదిరిందని ఓ వెయ్యిరూపాయలు సర్దమని పరాత్పరరావుని అభ్యర్థిస్తూ వ్రాశాడాయన. వెయ్యిరూపాలంటే పరాత్పరరావు లాంటి మామూలు గుమస్తాకి ఎక్కువ మొత్తమే. ఎక్కడినుండి తేవాలి? అని ఆలోచించ సాగేడు.

ఆదాయ వ్యయాల ఖాతాలు వేసి, వేసి బాలెన్స్‌షీటు సరిచేసుకుని చిట్టచివరకు ఓ నిశ్చయానికి వచ్చాడు పరాత్పరరావు.

ఆ రాత్రి తండ్రి వ్రాసిన ఉత్తరాన్ని లలితకి చూపించి-లలిత గాజులివ్వమని అడిగేడు. ఆ "గాజుల్ని" కాబూలీ దగ్గరిచ్చి ప్రస్తుతానికి పని గడుపు కుంటే మరో. నెలలో తనకి వచ్చే ఎల్.ఐ.సి పాలసీ ఎమౌంట్‌తో వాటిని తెచ్చుకో వచ్చుని పరిపరి విధాలా నచ్చచెప్పాడు పరాత్పరరావు. కానీ లలిత అందుకు ఒప్పుకోలేదు.

"ఇవేమీ మీ సంపాదనతో చేయించలేదు. మా నాన్న కష్టపడి చేయించినవి. మీ చెల్లెలి పెళ్ళికోసం కుదువపెట్టడం నా వల్ల కాదు. 'కాబూలీ దగ్గర కుదువపెట్టాక వాటిని విడిపించటం తెలీక మీరు అమ్మినా నేను చేసేదేమీ లేదు. మా అమ్మా నాన్న ప్రేమతో కొని ఇచ్చిన వీటిని మీ చెల్లెలికోసం త్యాగం చెయ్యడానికి నేనేం సీతనూ సావిత్రినీ కాను."

పరాత్పరరావుకి బాధేసింది. లలిత గాజులు ఇవ్వను అన్నందుకు బాధెయ్యలేదు. ఇరవై సంవత్సరాలు కలిసి కాపురం చేసిన తరువాత కూడ లలిత "మీవాళ్ళు" "మావాళ్ళు" అంటూ విడదీసి మాట్లాడుతున్నందుకు. కనీసం మన వాళ్ళు అని అనగలిగేటువంటి విశాలహృదయాన్ని ఏర్పరచుకోనలేకపోయినందుకు.

అప్పుడు అర్థమయింది పరాత్పరరావుకి "యుద్ధాలు" ఎందుకు వస్తాయో!

"డాడీ" అంటూ ఉత్సాహంగా వచ్చింది హేమ.

"ఏమిటమ్మా" నిస్తేజంగా అడిగేడు పరాత్పరరావు.

"పాకిస్తాన్‌కి, భారతదేశానికి మధ్య ఒడంబడిక కుదిరిందట. ఇక యుద్ధం లేదట."

"చూడు హేమా ఏ ఒప్పందమైనా పైపైన ఉద్రిక్తతని తొలగిస్తుందేమోకానీ... మూలాన్ని తొలగించలేదు. ఆశయానికి ఆచరణకి మధ్య ఎంత తేడా ఉంటుందో తెలుసా? నీ కంటికి నీ వేలుకి ఉన్నంత తేడా అని లలిత వైపు చూశాడు పరాత్పరరావు.

'హేమ' అర్థంకానట్టుగా చూస్తూ ఉండిపోయింది.

-వంశీకృష్ణ
ఇ. నెం. 8-6-150,
తుమ్మలగడ్డ మసీదు ఎదురుగా,
చెరువు బజార్,
ఖమ్మం - 507 001

# ఎక్కడో చదివిన జ్ఞాపకం

"నిన్న మన హిస్టరీమేడం రాంబాబుగాడ్ని పరీక్షహాల్లో పట్టుకొని రెండుచెంపలూ వాయించి పారేసిందట, ఎందుకు 'కాపీ' కొడ్తుండేనా?"

"కాదు; వాడికి ఇంగ్లీషుసరిగా రాదు. పొంపొట్న వాడి తలకు ఆమె 'గుండెలు' తగిలాయి; అపుడు వాడేమనాలి?"

"సారీ!" అని.

"కానీ వాడలా అన్లేదు! 'థాంక్స్' అన్నాడు"

—కె. జెనార్ధన్,
నరసరావుపేట

"రామూ నా హృదయం నీ కర్పించాను" అన్నది పద్మ.

"అయితే శరీరం ఎవరికి అర్పించావు?" అడిగాడు అనుమానంగా రాము.

-మహ్మమద్ తలమ భద్రాచలం



రాజు : "ఆయన ఎట్లా చనిపోయారు?"

రావు : ఆఁ ఏముంది. ఎప్పుడూ తెలుగు సినిమా పాటలన్నీ ఖూనీచేస్తూ పాడేవాడు. ఈ రోజు అట్లాగే స్టేజీఎక్కి పాడుతుంటే కీ॥శే॥ ఘంటసాల గారు వచ్చి పీక పట్టుకున్నారట".

-దార్ల జయ, పెద్దాపురం



"మీ థియేటర్లో ఎలుకలూ తిరుగుతున్నాయ్, దీనికి మీసంజాయిషీ ఏమిటి...." అంటూ కోపంగా ప్రశ్నించారు కొంత మంది ప్రేక్షకులు ఎలుకలు కొరికేసిన తమ ప్యాంట్లని, చీరల్ని చూపిస్తూ.

"తెలుసు! అందుకే వాటిని పట్టుకొడానికి థియేటర్లో పాముల్ని వదిలిపెట్టాము" అంటూ గోద్రెజ్ బీరువాపై సర్దుక్కూర్చున్నాడు ఆ మేనేజరు.

—బైనపాలెపు రాంబాబు
తాడేపల్లిగూడెం

"నాకు అందమైన ఆడవాళ్ళు ముద్దుపెట్టుకొంటున్నట్లు కలలు వస్తున్నాయి డాక్టర్" చెప్పాడు ప్రశాంత్.

"అయితే సంతోషపడాలికాని బాధఎందుకు" అడిగాడు డాక్టరు.

"వాళ్ళకు ఎయిడ్స్ ఉందని కల చివర్లో తెలుస్తుంది"

-బి. శ్రీనివాస్‌సింగ్, గుంటూరు

"డాక్టర్ మీరు చెప్పినట్లుగానే రోజు ఉదయం రెండు పెగ్గులు తీసుకుంటున్నాను అయినా నీరసం తగ్గటంలేదు" అని చెప్పాడు వీరప్ప.

డాక్టర్: "నేను తీసుకోమన్నది పెగ్గు కాదయ్యా, ఎగ్గు,ఎగ్గు" మొత్తుకున్నాడు డాక్టర్.

-బి. శ్రీనివాస్ సింగ్, గుంటూరు

"లావుగావున్న తన పెళ్ళాన్ని ఏడ్పించాలని తన చిన్న బామ్మర్దితో "ఏమోయ్ రవి; ఏనుగుకు, మీ అక్కకు తేడా ఏమిటో చెప్పుకోమన్నాడు.

రవి : ఆ! ఏముంది, ఏనుగులు ఏనుగులతో తిరుగుతాయి ఈవిడ దున్నపోతుతో తిరుగుతుంది అంతే" అన్నాడు.

-పైలట్, దాగలమర్రి





Printed & published by K.Chenna Reddy for Swatantra Publications at Shilpi Graphics (P) Ltd
6-3-1099/2, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500 482. Chief Editor:K.Chenna Reddy
Editor: Smt. K. USHA REDDY